# ఆదర్శమా.. అదెక్కడ..?

- ఎమ్మెల్యే షిండేకు విద్యార్థుల మొర
- వసతులలేమిపై ఫిర్యాదు
- సిబ్బంది తీరుపై మండిపాటు

**ప్రభాతవార్త, బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని మెనూర్ గ్రామ ఆదర్శ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఎమ్మెల్యే హనుమంత్ షిండేను కలిశారు. పాఠశాలలో వసతుల లేమిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాగునీటి ఆర్ఓ ప్లాంట్ ఉన్నా, నీళ్ళు త్రాగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని, దీనికి సిబ్బంది ఇష్టారాజ్యమే కారణమని తెలిపారు. భోజనం నాసిరకంగా ఉంటుందని వాపోయారు. మరుగు దొడ్లు, స్నానపు గదుల తలుపులు పాడయ్యాయని అవేదన చెం దారు. ఆట స్థల వసతులు సరిగ్గలేవని దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని పిర్యాదు చేశారు. విద్యార్థుల పిర్యాదుపై "వార్త ప్రతినిధి "ప్రిన్సిపల్ లావణ్య వివరణ కోరగా... విద్యార్థుల ప్రవర్తన సరిగ్గా లేదని, వారిని సక్రమ మార్గంలో పెట్టేలా తీసుకుంటున్న చర్యలే ప్రస్తుత వివాదాలకు కారణమన్నారు.



ఇదే విషయమై డీఈవో వివరణ కోరగా... మెనుర్ ఆదర్శ పాఠశాలపై అనేక పిర్యాదులు వచ్చిన మాట వాస్తవమేనన్నారు. కలెక్టర్ జీతేష్ వి పాటిల్ దృష్టికి తీసుకెళ్లమని తెలిపారు. ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు, శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# నిజామాబాద్ | కామారెడ్డి వార్త

## ఎస్టి బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన సభాపతి



**బాన్సువాడ నవంబర్ 25 ప్రభాతవార్త**

ఎస్టీ పోస్టు మెట్రిక్ బాలికల హాస్టల్‌ను శుక్రవారం తనిఖీ చేసిన తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ %బా% పోస్ట్ మెట్రిక్ బాలికల హాస్టల్‌ను ఉదయం అకస్మీకంగా తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి. హాస్టల్ లో మౌళిక సదుపాయాలను పరిశీలించిన స్పీకర్ పోచారం బాలికలకు అందుతున్న భోజనం ఇతర ఆహార పదార్థాల రుచి, నాణ్యతపై బాలికలను అడిగి తెలుసుకున్నారు. అన్ని మంచిగా ఉన్నాయని తెలపడంతో స్పీకర్ పోచారం సంతృప్తి వ్యక్తం చేశారు.

## నాటు సారా తయారు చేసిన ముగ్గురిపై కేసు నమోదు

### ఎక్సైజ్ సీఐ.యాదగిరి రెడ్డి

**బాన్సువాడ నవంబర్ 25 ప్రభాతవార్త**

నాటు సారా తయారుచేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు బాన్సువాడ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యాదగిరిరెడ్డి శుక్రవారం తెలిపారు. బాన్సువాడ పరిధిలోని మండలాలలో బెల్ట్ షాప్ లు, నాటు సారాయి , కృత్రిమ కల్లు విషయమై వివరణ కోరగా బెల్ట్ షాపులపై కేసు లు నమోదు చేయడమైనది, అక్రమంగా నడుపుతున్న కల్లు షాపులపై, నాటు సారాయి తయారు చేసే తండా లలో (3) కేసులు నమోదు చేయడం జరిగింది అని, అనుమానము కలిగిన (16) మందిని ముందస్తు గా బాన్సు వాడ తాసిల్దార్ వద్ద బైండ్ ఓవర్ చేయడం జరిగిందని, కృత్రిమ కల్లు తయారు చేసే వారిపై చర్యలు తీసుకుంటున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెల్లడించారు.

## బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**మద్నూర్, నవంబర్ 25, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని డోంగ్లి మండలంలో కె6 రిపోర్టర్ అయినా మనోహర్ అమ్మగారు చనిపోయినందువలన వారి కుటుంబ సభ్యులకు జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ సిందే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డోంగ్లి సొసైటీ చైర్మన్ రామ్ పటేల్( ఎన్‌డిసిసి డైరెక్టర్ నిజామాబాద్) డోంగ్లి సర్పంచ్ శశాంక్ పాటిల్, మద్నూర్ టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సంగమేశ్వర్, ఎంపీటీసీ దిన్ దయాల్ మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**మెండోరా ప్రభాతవార్త**

మెండోరా మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హుజూరాబాద్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసర్ అనంతరం నాయక్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా ప్రవేశ ఎట్టిన సుకన్య సంవృద్ధి యోజన, రికవరింగ్ డిపాజిట్ ఇన్సూరెన్స్, ఐపిపిబి బ్యాంకు సేవలు, ఆధార్ సర్వీస్, డిజిటల్ చెల్లింపులు, ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన తెలుసుకోవాలని అన్నారు. ఈ పథకాలతో ప్రజలకు ఎక్కువ లాభాలున్నాయని అన్నారు. పోస్టల్ ప థకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెండోర ఉప సర్పంచ్ మాచర్ల రాజారెడ్డి ,సెక్రటరీ రాజ్ కుమార్ , మెండోర పోస్టుమ్యాన్ వంశీ ,మెండోర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దంపతుల ఆత్మహత్యాయత్నం

**గాంధారి, ప్రభాతవార్త**

బానోత్ శంకర్, సునీత్ అనే భార్యాభర్తలిద్దరూ గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నం, కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తంలింపు. సర్పంచ్ తీరుతో మనస్తాపం చెంది ఆత్మహత్య యత్నం చేసినట్టు గ్రామస్థుల అనుమనం,సోమరం తండా సర్పంచి కిషన్ నాయక్ పది సంవత్సరాల క్రితం 240 గజాల ప్లాటు ను కొత్త బాది తండా శంకర్, సునీత లకు అమ్మినరు. రేటు విషయంలో తేడా రావడంతో ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేయించక పోవడంతో మనస్థాపం చెంది సర్పంచి కిసన్ ఇంటి ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. బాధితులను ఎల్లారెడ్డి పేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## రాష్ట్ర విద్యా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**బాన్సువాడ, నవంబర్ 25, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యా మహాసభల పోస్టర్‌ను మండల వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాద్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల ఎస్సీ ఎస్టీ ఉపాద్యాయ సంఘం రాష్ట శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 10,11 తేదీలలో రెండు రోజులపాటు, వికారాబాద్‌లో జరిగే రెండవ రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయడానికి కామారెడ్డి జిల్లాకు చెందిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో జిల్లా తరుపున వేల సంఖ్యలో హాజరు కాబోతున్నారని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన నీకోసం జరిగే హక్కుల పోరాటంలో నీవు పాల్గొనకపోతే నీ బానిసత్వానికి నీవే కారణం అవుతావు అన్న మాటలని స్ఫూర్తిగా తీసుకుని ఉపా ధ్యాయు లందరు అధిక సంఖ్యలో పాల్గొని ఎస్సీ ఎస్టీ ఉపా ధ్యాయుల ఐక్యత చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సు వాడ మండల అధ్యక్షుడు లక్యా ,ప్రదాన కార్యదర్శి గోపి,రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, గణపతి, హరిసింగ్, రవీందర్ పాల్గొన్నారు.



## మైనార్టీల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**

ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల మైనారిటీ విభాగం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖలీం అహ్మద్ నాయకత్వంలో వందలాది మంది టిఆర్ఎస్ పార్టీ లో చేరారు. హైదరాబాద్‌లోని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి నివాసంలో శుక్రవారం నాడు జరిగిన కార్యక్రమంలో వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి జీవన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి టీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనారిటీ నేతలు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులమై టీఆర్ ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్‌లో చేరిన మైనారిటీ నేతలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని మైనార్టీలకు తాను అన్ని రకాలుగా అండగా నిలుస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు ఎర్రం యమునా ముత్యం, ఎంపిపి అధ్యక్షుడు వాకిడి సంతోష్ రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్, ఉప సర్పంచ్ కొత్తూర్ భరత్, ఎంపిటీసి సభ్యుడు బజ్జు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉస్సేన్, రఫీక్, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సభాపతి






**కోటగిరి, ప్రభాతవార్త**

నూతనంగా ఏర్పాటు చేసిన పోతంగల్ మండల తాహశిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి. పాల్గొన్న బోధన్ %=ఋ% రాజేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పోచారం సురేందర్ రెడ్డి గారు, నాయకులు, అధికారులు, ప్రజలు. ఈసందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ.. పోతంగల్ మండలం లోని 14 గ్రామాల ప్రజలకు శుభాకాంక్షలు. తెలిపారు నూతన మండలాన్ని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలిపారు 2014కు ముందుబాన్సువాడ నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉండేవి. నేడు తొమ్మిది మండలాలు, ఒక మున్సిపాలిటీ ఏర్పాటు అయ్యాయి. క్షేత్ర స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి, పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నూతన జిల్లాలను, రెవెన్యూ డివిజన్లను, మండలాలను,గ్రామ పంచాయతీ లను ఏర్పాటు చేశారు అని అన్నరు ప్రజాస్వామ్య వ్యవస్థలో అభివృద్ధి ఎంత ముఖ్యమో పేదల సంక్షేమం కూడా అంతే ముఖ్యం.. సంక్షేమ కార్యక్రమాలు పేదలకు, అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ అందాలి. ధనవంతులు, ఆర్థిక స్థోమత కలిగిన వారు ప్రభుత్వ సబ్సిడీ పథకాలను ఆశించడం నేరంతో పాటుగా పాపం కూడా. అన్నరు. బాన్సువాడ నియోజకవర్గానికి రాష్ట్రంలో అత్యధికంగా పదివేల రెండు పడకల గదుల ఇళ్ళు మంజూరు అయ్యాయి. నియోజకవర్గంలో త్వరలోనే మూడు లక్షల రూపాయల పథకం వస్తుంది. అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయిస్తామని అన్నరు. నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మిస్తున్నాం. దయచేసి కేజ్ వీల్ ట్రాక్టర్లను నడపవద్దు. అని అన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సహకారం అందించాలి.

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి





### జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ఇందల్వాయి: ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి వెళ్లి గదులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ వర్క్స్ పనులు రోడ్లు, వైరింగ్, డ్రైనేజీలు, వంటి పనులను వెంటనే వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు,కాంట్రాక్టర్స్ కు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు జనవరి 15 లోపు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులకు తెలిపారు.జనవరి 15 లోపు గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. జనవరి 15 సంక్రాంతి పండగ రోజు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**జిల్లా కలెక్టర్కు గ్రామస్తుల విన్నపం..**

**పోడు భూముల దరఖాస్తుకు అవకాశం ఇవ్వండి**

గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన నిరుపేద కుటుంబాలు ఎక్కువ ఉన్నందున కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను గ్రామ సర్పంచ్ పాశం సత్యావా నర్సింలు ఉప సర్పంచ్ రాజేందర్,ఎంపీటీసీ సుధాకర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఫారెస్ట్ అధికారులు తమ భూములను మొత్తం బౌండరీ తీస్తున్నారని తెలిపారు.స్పందించిన కలెక్టర్ తాను ఫారెస్ట్ అధికారులతో మాట్లాడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రోజా, ఆర్ ఐ, గ్రామ సర్పంచ్ పాశం సత్తెవ్వ నర్సింలు,ఉపసర్పంచ్ లింగంపల్లి రాజేందర్,ఎంపిటిసి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి భరత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రారంభించిన సభాపతి

**బాన్సువాడ నవంబర్ 25 ప్రభాతావార్త**

కొల్లూర్ లో శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ప్రారంభించిన తెలంగాణ సభాపతి భోజన శ్రీనివాస్ రెడ్డి పోతంగల్ మండలం కొల్లూరు గ్రామంలో రూ. 1.26 కోట్లతో నూతనంగా నిర్మించిన 25 డబుల్ బెడ్ రూం ఇళ్ళను ,రూ. 10 లక్షలతో నిర్మించిన గజానన్ మహారాజ్ మందిరం వద్ద షెడ్డుతో కూడిన ఫంక్షన్ హాల్ లను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి. పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, పోచారం సురేందర్ రెడ్డి , నాయకులు, అధికారులు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శబరిమలకు అయ్యప్ప స్వాముల సైకిల్ యాత్ర

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**



ఆర్మూర్ మండలం సుర్భిర్యాల్ గ్రామానికి చెందిన మంచిర్యాల రమేష్, కాత్రాజీ శ్రీకాంత్ 17వ సారి అయ్యప్ప మాల వేసుకుని శభరిమల కు పాదయాత్ర గా 3 సార్లు, అయోధ్య కు 1సారి సైకిల్ యాత్ర చేసి తమ భక్తి ని చాటుకున్నారు నేడు కూడా సైకిల్ యాత్ర తో శబరిమల వెళు న్నారు. అయ్యప్ప మాల వేసుకున్న ప్రతిసారి ఒక ఆధ్యాత్మిక దైవ దర్శనం చేసుకుంటున్న మా సుర్భిర్యాల్ గ్రామ స్వాములు అందరికి ఆదర్శంగా నిలవడం ఆనందంగా ఉందని గ్రామ సర్పంచ్ శ్రీ సట్లపల్లి సవితగణేష్ తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దరమే ఏకైక లక్ష్యం

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**



ఆర్మూర్ పట్టణ పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కమిషనర్ ఆదేశానుసారం శుక్రవారం నాడు పట్టణంలోని ఆర్మూర్ కొత్త బస్టాండ్ ఏరియాలో పూల దుకాణాలు, పండ్ల దుకాణాలు మరియు హోటల్స్‌లో ప్లాస్టిక్‌పై మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించడం జరిగింది. తనిఖీల్లో పట్టుబడిన ప్లాస్టిక్ ను సీజ్ చేసి జరిమానా విధించడం జరిగింది .ఈ తనిఖీలలో పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, మున్సిపల్ సిబ్బంది అక్షయ్, రవి, రమేష్ ప్రశాంత్, నరేష్ పాల్గొన్నారు.

## సోమవారం గ్రామపంచాయతీ సర్పంచ్‌పై దాడి

**గాంధారి, ప్రభాతవార్త**



గాంధారి మండలంలో సోమవారం గ్రామ పంచాయతీకి చెందినటువంటి సర్పంచ్ కిషన్ నాయక్ ఇంటిపై దాడికి పాల్ప డిన దుర్గం కొత్త బాధి తండాకు చెందినటువంటి బానోత్ శంకర్ మంజ, వాళ్ల కుటుంబ సభ్యులను తీసుకొని కొత్త బాది తాండ ప్రజలను తీసుకొచ్చి,సర్పంచ్ కిషన్ నాయక్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు, ఈ దాడిలో కిషన్ నాయక్, వాళ్ల కొడుకు రవికి, కిషన్ నాయక్ భార్య బులి కూడా కర్రలతో,రాళ్లతో, కత్తులతో దాడులు చేశారని తెలిపారు,తల మరియు కాల చేతులకు గాయాలు అయ్యాయి వాళ్లు హాస్పిటల్లో అడ్మిన్ అయి ఉన్నారు, కిషన్ నాయక్ అనే వ్యక్తి 2011లో శంకర అనే వ్యక్తికి ప్లాట్లు అమ్మడం జరిగింది, వాయిదా ప్రకారంగా ఇవ్వాల్సినడబ్బులు ఇప్పటివరకు ఇవ్వలేడు, వారు ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు అని తెలిపారు , పంచాయతీ సమక్షంలో ప్లాట్ కు సంబంధించినటువంటి డబ్బులు 50% మాత్రమే చెల్లినయని పెద్దల సమక్షంలో నిర్ధారణ అయింది, మింగిత డబ్బులు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని కిషన్ నాయక్ పేర్కొన్నారు, కానీ వాళ్లు వినకపోవడంతో పెద్దలు వెళ్లిపోవడం జరిగింది,ఇప్పటి వరకు 12 సంవత్సరాలు అవుతుంది, 12 సంవత్సరాల తర్వాత వచ్చి నాకు రిజిస్ట్రేషన్ చెయ్యి అని ఇంటిపై వచ్చి దాడి చేశారు, ఈ విషయంపై గాంధారి మండల కేంద్రంలో పెద్దల సమక్షంలో మాట్లాడుకోవడం జరిగింది, అయినా కూడా ఇంటిపై దాడి చేసినట్టు బాధ్యతలు తెలిపారు.

## తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ నూతన కమిటీ ఎన్నిక

**డిచ్‌పల్లి ప్రభాతవార్త 25నవంబర్**




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం )తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులుగా సంతోష్ ,జయంతి లను యూనివర్సిటీ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు %ూణూఖ% నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ తెలిపారు. యూనివర్సిటీ అధ్యక్షుడిగా సంతోష్, ప్రధాన కార్యదర్శిగా జయంతి, ఉపా ధ్యక్షులుగా శివ సాయి, రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా రామకృష్ణ గౌని, ప్రసాద్,సంతోష్ ,కోశాధికారిగా అక్షయ్, సోషల్ మీడియా ఇన్చార్జిగా రవీందర్, స్పోర్ట్స్ ఇన్చార్జిలుగా గంగోలి, ఆకాష్ కమిటీ సభ్యులుగా అనిల్, వివేకవర్ధిని, ప్రవీణ, నవ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ లో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాడుతామని , యూనివర్సిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎంపీపీ

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



మండలంలోని కాచాపూర్ పెద్ద మల్లారెడ్డి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పెద్ద మల్లారెడ్డి కాచాపూర్ మధ్య పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ పంప గోవర్ధన్ పెద్ద మనసుతో నిధులను కేటాయించి పనులు ప్రారంభించినట్లు, జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందని మాజీ ఎంపీపీ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు రెండు గ్రామాల ప్రజల తరఫున ఎల్లవేళలా రుణపడి ఉంటామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రాపర్తి రాజా గౌడ్, వార్డు సభ్యులు మురళి, కో ఆప్షన్ నెంబర్ జీవన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలకిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**గాంధారి, ప్రభాతవార్త**



ఎల్లారెడ్డి శాసన సభ్యులు జాజల సురేందర్ ఆదేశాల మేరకు ఈ రోజు నుండి తిప్పారం తాండ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం కావడం జరిగింది.. అనంతరం రోడ్ పనులను పరిశీలించన గాంధారి జడ్పీటీసీ కేతావత్ శంకర్ నాయక్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా %ఇజజదీ డ ఇజమీ% డైరెక్టర్ మరియు గాంధారి సొసైటీ ఛైర్మన్ సాయికుమార్ , గాంధారి మండల ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు %డ% నేరాల్ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్ , మండల యువ నాయకులు కొల్ల సుభాష్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నాగర్తి పోతిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ శోభా రాణి మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో బలమైన పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో నూతన విద్యార్థులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తో పాటు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు




**బిక్కనూర్, ప్రభాతవార్త:**

బిక్కనూర్ మండల కేంద్రంలో స్థానిక సిద్ధి రామేశ్వర్ ఆలయ కమాన్ వద్ద గురువారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడడంతో ఆటో డ్రైవర్ హైమద్ తో పాటు అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి ఆటోను లేపి వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయించారు. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఆటో బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు.

## ఓటర్ నమోదు కార్యక్రమం

**మెండోరా ప్రభాతవార్త**



మెండోర మండల తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు మెండోర మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయ గౌడ్ అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు నిజామాబాదు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో వంద శాతం పూర్తి చేయాలని గ్రామాలలో అంగన్వాడీ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

## ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో అక్రమ మద్యం, సారా ధ్వంసం

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



బిక్కనూర్: కరోనా మహమ్మారి సమయంలో మండలంలోని జంగంపల్లి గ్రామంలో పట్టుబడిన హర్యానా మద్యంతో పాటు, ఇతర గ్రామాలలో పట్టుబడిన మద్యం, సారాను శుక్రవారం డిప్యూటీ కమిషనర్ మరియు ఎక్సైజ్ డిపి ఈవో కామారెడ్డి ఆదేశాల మేరకు దోమకొండ ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో ధమ్సప్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ పోతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏల్లారెడ్డి సీఐ శాకీర్ అహ్మద్, ఢీటీఫ్ ఎస్ ఐ మమత, ఎక్సైస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ వారిగా ఇంచార్జీల ఎంపిక

**ముప్కాల్ ప్రభాతవార్త**



ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో టి.ఆర్.ఏస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ టి.ఆర్.ఏస్. అధిష్టానం బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు బూత్ నెంబర్ 38,39 లో వంద మంది ఓటర్లకు చొప్పున గ్రామ టి.ఆర్.ఏస్.పార్టీ ఇంచార్జీలను ఎన్నుకున్నట్టు గ్రామ సర్పంచ్ జక్కమల్లుబాయి, గంగాధర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జక్క రాజేశ్వర్ తెలిపారు. వీరు టి.ఆర్.ఏస్ ప్రభుత్వం, బాల్కొండ నియోజకవర్గానికి మంత్రి ప్రశాంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని, అర్హులైన సంక్షేమ పథకాలు వచ్చేలా చూడాలని, మళ్ళీ వచ్చే ఎన్నికల్లో టి.ఆర్.ఏస్.పార్టీ అధికారం లోకి వచ్చే విధంగా సైనికులా పని చేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘం నాయకులు,టి.ఆర్.ఏస్.సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక సర్వేను నిర్వహించిన దక్షిణ ప్రాంగణ విద్యార్థులు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో డిపార్ట్మెంట్ ఆఫ్ జియోఇన్ ఫర్మేటిక్స్ విభాగం ఆధ్వర్యంలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి దోమకొండ మండలం లింగుపల్లి గ్రామంలో శుక్రవారం సామాజిక ఆర్థిక సర్వేను నిర్వహించారు. ఈ సం దర్భంగా విద్యార్థులు గ్రామ ప్రజల స్థితి గతులను రూపొందించారు. గ్రామానికి ఇన ఫ్రర్మేషన్ జిపిఎస్ ద్వారా (గ్లోబల్ పొజిషన్ సిస్టం) గ్రామంలోని సరిహద్దులు, మరియు గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలను, మ్యాపింగ్ సిస్టం ద్వారా గ్రామ భౌగోళిక సమాచార వ్యవస్థ రూపొందించారు. ఈ కార్యక్రమంలో జియో ఇన్ఫర్మేటిక్స్ అధ్యాపకులు డాక్టర్,టి ప్రతిజ్ఞ, డాక్టర్ ఎస్ నారాయణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణ, గ్రామ సర్పంచ్, సాయిలు, స్వామి, విద్యార్థులు ప్రణయ్,అక్షిత, నవీన్,సమీర్, భవాని అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**బోధన్, ప్రభాతవార్త :**

ఆర్థిక ఇబ్బందులతో బోధన్ మండలం ఖండ్గావ్ గ్రామానికి చెందిన పండిత్ రావు(42) వృత్తి వ్యవసాయం. ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు రూరల్ ఎస్.ఐ.సందీప్ తెలిపారు. వివరాల ప్రకారం మృతుడు ఆర్థికంగా ఇబ్బందులతో, తీవ్ర మనోవేదన చెందు తూ, జీవితంపై విరక్తి చెంది నవంబర్ 23 న ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. 24న మంజీర నది ఒడ్డున చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందడం జరిగిందని మృతుని భార్య తెలపడం జరిగింది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ.సందీప్ పేర్కొన్నారు.

## మాల మహానాడు బహిరంగ సభను విజయవంతం చేయాలి

**బోధన్, నవంబర్25 ప్రభాతవార్త :**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే మాల మహానాడు బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మాల మహానాడు బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ నవంబర్26న రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పులాంగ్ చౌరస్తా డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహం నుంచి బైక్ ర్యాలీ చేపట్టడం జరుగుతుందని అన్నారు. అనంతరం అంబెడ్కర్ కాలనీలో బహిరంగ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు జిల్లా కు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బడుగు బలహీన వర్గాలు, ఇతర వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ముందుగా కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహనాడు న్యాయ సలహాదారుడు డా.సమ్మయ్య, పట్టణ కన్వీనర్ మీర్జాపూర్ బాలరాజు, తలారి నవీన్, సంజీవ్, సాయిలు, గోవింద్, మోహన్, సంబాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక

**మాక్లూర్,ప్రభాతవార్త,నవంబర్ 25**



మాక్లూర్ మండల మొట్టమొదటి మున్నూరు కాపు నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని కుల సంఘాల సభ్యులు మానిక్ బండారు చౌరస్తా వద్ద గల ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 15 మంది సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు తూము రాజు,అధ్యక్షులు రసం మురళి,ఉపాధ్యక్షులు రాంపురం గంగాధర్,ప్రధాన కార్యదర్శి గోపు రంజిత్ కుమార్,కోశాధికారి అదే రాజ్ కుమార్,కార్యదర్శి సతీష్ లతో పాటు ఇతర కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులను సన్మానించారు. తమ ఎన్నికపై విశ్వాసం ఉంచినందుకు అంకిత భావంతో పనిచేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్,సూక్కి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల ప్రారంభోత్సవ కార్యాచరణలో హన్మంత్ షిండే

**మద్నూర్ నవంబర్ 25 ప్రభాతవార్త**



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గం లో నూతనంగా ఏర్పాటుకు ముస్తబావుతున్న డోంగ్లీ మండల కేంద్రము ను 3 వ తారీఖున ప్రారంభించడానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావ్ విచ్చేసి ప్రారంభించనున్నారు. అట్టి విషయం లో నేడు డో%శీ%గ్లి లో సభ ఏర్పాట్లను మరియు సభాస్థలాన్ని పరిశీలించిన జుక్కల్ నియోజక వర్గ శాసన సభ్యులు హన్మంథ్ షిందే మరియు మద్నూర్ మండల తెరాస పార్టీ అధ్యక్షులు శ్రీ సంగమేశ్వర్ ,డీసీసీబీ డైరెక్టర్ రామ్ పటేల్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ అశోక్ పటేల్, డోంగ్లీ సర్పంచ్ మాధవి శేశంక్ పటేల్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దిగంబర్ పటేల్,మద్నూర్ మండల తెరాస పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీ దిన్ దయాల్ పటేల్ ,తదితర మండల తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోరక్ష సేవా సమితిలో పశువైద్య శిబిరం

**బోధన్, నవంబర్25 ప్రభాతవార్త :**



లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ సభ్యుడు లయన్ యక్కలి రామకృష్ణ ఆర్థిక సహాయంతో బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో ఆవరణలో ఉన్న శ్రీ ఏక చక్రేశ్వర గో రక్ష సేవా సమితిలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ లక్ష్మి చేతుల మీదుగా గోశాల కమిటీ కి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మారం ఆదినారాయణ రెడ్డి, కార్యదర్శి తూము వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి వెంకట్రావు, ఓల్డ్ ఏజ్ హోమ్ జిల్లా చైర్మన్ సూరాబత్తుని శ్రీనివాస్ రావు, గోశాల కార్యదర్శి వినోద్ పట్వారీ, శోభా, గోశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హంగర్గాలో అఖండ శివనామ సప్తాహ

**బోధన్,నవంబర్25 ప్రభాతవార్త :**



బోధన్ మండలంలోని హంగర్గా గ్రామంలో చేపడుతున్న 20వ అఖండ శివనామ సప్తాహ కార్యక్రమానికి శుక్రవారం కౌటే గురూజీ ఆస్లానీకర్ విచ్చేసి ప్రవచనాలు చేశారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావంతో మెలగాలని, నియమ నిష్టలు పాటిస్తూ, భక్తి శ్రద్ధలతో అఖండ శివనామ సప్తాహలో పాల్గొనే భక్తులు సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలను సిద్ధిస్తారని తెలిపారు. సమాజంలో పేరు ప్రతిష్టలతో వారి జీవనశైలి కొనసాగుతుందని భోదించారు. అనంతరం సప్తాహ కమిటీ విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సప్తహ కమిటీ అధ్యక్షులు శివ రతన్, సంజీవ్, గ్రామ పెద్దలు శ్యామ్ రావు పటేల్, గంగాధర్, గ్రామ ఉపసర్పంచ్ శివకుమార్, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ సేవలను వినియోగించుకోవాలి

**కామారెడ్డి ప్రభతవార్త**



ప్రతి ఒక్కరూ తపాల శాఖ ద్వారా అందించే సేవలను వినియోగించుకోవాలని తపాలా శాఖ పర్యవేక్షకులు బి.వెంకట్రాంరెడ్డి అన్నారు. తాడువాయి మండలం చిట్యాల గ్రామంలో ఆయన ప్రజలకు తపాల శాఖ సేవలపై అవగాహన సదస్సును నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆడ పిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం, పొదుపు పై ఎక్కువ శాతం వడ్డీ తదితర సేవలను అందిస్తోందని ఈ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కవిత, ఎంపీటీసీ రాజమణి, బిపిఎం శ్యామరావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల దొంగ అరెస్టు

**గాంధారి, ప్రభాతవార్త**

ఈరోజు గాంధారి పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ రోజు మేధెల్లి %ఇ% రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ,తేది 15.11.2022 రాత్రి12.00 గంటలకు దొంగతనం చేయడం జరిగింది. ఇతని బైక్ వారి చుట్టాల ఇంటికి మేడిపల్లి వెళ్లగా అక్కడే రాత్రి బైక్ పెట్టగా నేరస్థుడు తొగ్రి సాయిలు %ం/శీ% పెద్ద సాయిలు ,వయస్సు 20 సంవత్సరాలు, %=/శీ% బండరెంజల్ గ్రామం బిచ్కుంద, ఈరోజు పోలీసుల తనిఖీలు చేస్తుండగా బండి దొరికింది. అతని వద్ద నుండి ఒక హెచ్ఎఫ్ డీలక్స్ బైక్ %ూ% 17,5821 స్వాదీన పరచుకొని జ్యుడీషియల్ రిమాండ్ కు పంపిస్తున్నట్లు తెలిపారు .ఇందులో,ఎస్సై రాజేష్ , సిబ్బంది కూడా ఉన్నారు .అట్టి బైక్ నేరల్ తాండ ,మంజ గోపాల్ ,అను వ్యక్తిది అని తెలిపారు.

## ఎంపిపి ఆధ్యర్యంలో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు




**రుద్రూర్, నవంబర్ 25 ప్రభాతవార్త**

రుద్రూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలు గ్రామాలలో వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. అనంతరం తహసిల్దార్ ముజీబ్ మాట్లాడుతూ రెపటినుండి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు ఓటు హక్కు నమోదుపై బి.ఎల్.వో. ల తో సర్వే నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో బాల గంగాధర్, జెడ్పిటిసి నారోజి గంగారాం, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, కో ఆప్షన్ మెంబర్ మస్తాన్, ఎంఈఓ శాంత కుమారి, తహసిల్దార్ ముజీబ్, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే మంత్రి షిండేపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు

**మద్నూర్ నవంబర్ 25 ప్రభాతవార్త**



కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల అభివృద్ధి ప్రదాత జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పై సోషల్ మీడియాలో ఇతరత్రా ప్రచార మధ్యమాలో దుష్ప్రచారం చేస్తే తగిన బుద్ధి చెప్తామని మద్నూర్ మండల తెరాస మండల ఐటీ సెల్ కోఆర్డినేటర్ వాలంకే రాకేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మచ్చలేని మనిషి అయినా షిండేను జుక్కల్ నియోజకవర్గం ప్రజలు ముచ్చటగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, కాబోయే మంత్రి గారి పైన దుష్ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన నియోజక వర్గ అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తూ 24 గంటలు శ్రమిస్తూ జుక్కల్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తూ అసెంబ్లీ సమావేశంలో సైతం గొంతు ఎత్తి చాటుతున్నారని ఇక్కడ జరుగుతున్నా అభివృద్ధి చూసి ఓర్వలేక కొంత మంది ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని, విమర్శలను తిప్పికొట్టడానికి మా నాయకుడివరకు అవసరం లేదని మా కార్యకర్తలు చాలని,ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని తీవ్ర స్థాయిలో హేచ్చరించారు.

## రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలి

**బోధన్, నవంబర్24 ప్రభాతవార్త :**

రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు బోధన్ నియోజకవర్గ నాయకుడు, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి ఆదేశాల ప్రకారం గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్ వరప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మండలాధ్యక్షుడు గంగాశంకర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ ను రద్దు చేయాలని, రైతు రుణమాఫీ చేయాలని, పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పాషా, కిసాన్ సెల్ అధ్యక్షుడు మందర్న రవి, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షుడు తలారి నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు హరికాంత్ చారి, విష్ణు, మండల మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సాయి బానోత్ కృష్ణ, ప్రకాష్, జహీర్ , ఆమెన్ , కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## తాహిసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**ఆర్మూర్,ప్రభాత వార్త:**

నూతనంగా ఏర్పాటైన ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై ప్రజల సమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధరణి లో లోపాలు రుణమాఫీ జరగని రైతులు బాధితులు, రైతు బీమా, రైతుబంధు, పోడు భూముల బాధితుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ధరణి వెబ్సైట్ ని వెంటనే రద్దు చేయాలని, రెవెన్యూ చట్టాన్ని అమలు చేయాలని అటవీ భూములను పోడు భూములుగా చేయాలి అలాగే అసైన్డ్ భూములకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని కౌలు రైతు చట్టం కల్పించాలని తాసిల్దారును వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ దేగ పోశెట్టి, కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ బేగం ప్రమోద్ నాయకులు వెంకటేశ్వరరావు ముక్కెర విజయ్ రమేష్ నీలగిరి శ్రీనివాస్ తిరుమనపల్లి నవనీత్ పులమంతి ప్రకాష్ ఉదయ్ శ్రీను షేక్ అభి కుంట నారాయణ తరుణ్ బార్ల ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా అందజేసిన డిసిసిబి డైరెక్టర్

**మద్నూర్ నవంబర్ 24 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు తెరాస పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న వందమంది ఓటర్లకు ఒక ఇంచార్జి ల నియామకం మద్నూర్ మండలం సిర్పూర్ గ్రామంలో పూర్తి అయినట్లు డిసిసిబి డైరెక్టర్ రామ్ పటేల్ అన్నారు. గురువారం ఉదయం సిర్పూర్ గ్రామంలో గ్రామ ఇన్ఛార్జి బస్వంత్ రావ్ పటేల్ కు గ్రామ ఓటరు జాబితాను డిసిసిబి డైరెక్టర్ రామ్ పటేల్ అందజేశారు. పెద్ద టాక్లీ గ్రామంలో సైతం ఇన్ఛార్జిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిబి పాటిల్ పీఏ సుధాకర్ పటేల్, గైక్వాడ్ విలాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంచార్జిలకు ఓటర్ జాబితా అందజేత

**మద్నూర్ నవంబర్ 24 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ గారి మరియు జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ హన్మంత్ షిండే సార్ ఆదేశాల మేరకు నేడు ప్రతి గ్రామంలో ప్రతి వంద మంది ఓటర్ లకు గాను ఒకరికి ఓటర్ కార్డు జాబితా పరిశీనాలలో భాగంగా నేడు దన్నూర్ గ్రామంలో ఇంచార్జి గా ఉన్న మద్నూర్ సొసైటీ చైర్మెన్ శ్రీ శ్రీనివాస్ పటేల్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధన్నూర్ సర్పంచ్ కవిత మారుతి సార్ ,ఉప సర్పంచ్ పాండురంగ పటేల్ ,ఎంపీటీసీ యాదరవ్ పటేల్ , గ్రామ తెరాస నాయకులూ పాల్గొన్నారు.

## మారుతీ జోషి మహారాజ్ ఆశయాలను నెరవేర్చాలి

### సరూర్ నగర్ సిఐ సీతారాం

**బాల్కొండ, ప్రభాతవార్త**

బాల్కొండ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ వ్యవస్థాపకులు కీ.శే. మారుతీ జోషి 3వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా వచ్చిన హైదరాబాద్ సిటీ రాచకొండ కమిషనరేట్ పరిధిలోని సరూర్ నగర్ సిఐ సీతారాం గురువారం నాడు ముఖ్యఅతిథిగా హాజరైనారు. అక్కడ ఏర్పాటు చేసిన మారుతి జోషి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతి జోషి మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలని ఆయన సూచించారు. అనంతరం అయ్యప్పని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి గణేష్ జోషి,గురుస్వామి నాగేష్ శర్మ,ఆలయ కమిటీ చైర్మన్ చౌటి కిషన్,అయ్యప్ప భక్తులు తౌట్ గంగాధర్,యమగంటి లింగగౌడ్,మెడికల్ నరేందర్,ఠాకూర్ బలరాం సింగ్,బూస నరహరి,తాటికొండ నరేందర్, అంబటి నవీన్, పిల్లేండ్ల శివప్రసాద్,జైపాల్ అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు మహారాజ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.